# తొందర పడి ఒక కోయిల...

ఎత్తయిన భవంతి ముందు తన స్కూటర్ ఆపి, బాక్స్ లోంచి తన ఇన్స్ట్రుమెంట్ బ్యాగ్ తీసుకుని, వెనక్కు తిరిగి గేటు పైన రాసిన యింటి నంబర్‌నూ, తనకు ఫోన్‌లో చెప్పిన నంబర్‌నూ సరిపోల్చి చూసుకుని, తను వెళ్లాల్సిన యిల్లు అదేనని నిర్ధారించుకుని గేటు తెరుచుకుని లోపలికి వెళ్లాడు కాశ్యప్.


తలుపులు దగ్గరకు వేసి వున్నాయి. ఇంటి ముందు వరండాలో నాలుగు తెల్లని ప్లాస్టిక్ కుర్చీలున్నాయి. మధ్యలో టీ పాయ్. దాని మీద ఆ నాటి దినపత్రిక. రొటీన్‌గా అటు వైపోసారి చూసి, తలుపు పక్కనే వున్న కాలింగ్ బెల్ నొక్కాడు. లోపల యెక్కడో కోయిల "కూ.. కూ...!" అన్న శబ్దం వినిపించింది. వెరైటీగా ధ్వనించిన ఆ శబ్దానికి అతను క్షణంపాటు తుళ్లిపడ్డాడు."ఇంటాయన మాంచి టేస్ట్ గలవాడే..!" అనుకున్నాడు మనసులో.

రెండు నిమిషాల తరువాత మెత్తగా శబ్దం కాకుండా తలుపు తెరుచుకుంది. బయటికి చూస్తున్న కాశ్యప్ అది గమనించలేదు.

"ఏం కావాలి?" అన్న కోయిలను మించిన మధురస్వరం విని తల తిప్పి అటు చూశాడు.

"అరే! నువ్వా?" ఇద్దరూ వొకేసారి అన్నారు. మళ్లీ క్షణం తరువాత "నువ్వా... యిక్కడా..." అనేసి గట్టిగా నవ్వుకున్నారు.

"ఎన్నాళ్లయింది కాశ్యప్, నిన్ను చూసి! రా రా!"



"ఈ ఆధునికయుగంలో ఇరవై నాలుగేళ్ల పిల్లను, నలభై యేళ్ల వయసు వాడికి కట్టబెట్టడం పెళ్లవుతుందా? మా అమ్మానాన్నల కాఠిన్యానికి తల వంచాల్సిన పరిస్థితులేర్పడ్డాయి గానీ, నా మనస్ఫూర్తిగా అంగీకరించిన పెళ్లి మాత్రం కాదిది. నా పెళ్లి యే నాడో నీతో జరిగిపోయింది. కాదనగలవా?"

అంటూ లోపలికి ఆహ్వానించింది ప్రియంవద దారికి అడ్డు తొలగుతూ.

కాశ్యప్ బ్యాగ్ చేతిలో పట్టుకుని, లోపలికి అడుగు పెట్టి మెల్లగా నడిచి, అక్కడున్న సోఫాలో కూర్చున్నాడు.

తనూ అతని పక్కనే కూర్చుంటూ"చెప్పు. ఏమిటి విశేషాలు? కాఫీ, టీ, కూల్ డ్రింక్.. యేమైనా తీసుకుంటావా?" అనడిగింది ప్రియంవద.

కాశ్యప్ యింకా ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు. 'ప్రియంవద.. యిక్కడ... అంటే శివరావు గారి భార్య... యీమేనా?' అనుకుంటూ వుండిపోయాడు.

"నేనింతగా వాగుతుంటే నువ్వేమిటి మాట్లాడటం లేదు?" అనడిగింది ప్రియంవద గునుస్తున్నట్లుగా.

"అదే.. యేం మాట్లాడాలో... తెలియక..." ఆగిపోయాడు కాశ్యప్.

క్షణంపాటు అతని వంక తేరిపార చూసి, చటుక్కున అతని పెదాల పైన ముద్దు పెట్టేసింది ప్రియంవద.

"ప్రియంవదా! ఏమిటీ పని?" అంటూ దూరంగా జరిగాడు కాశ్యప్.

"ఇన్నాళ్ల మన దూరాన్ని చెరిపేసే ముద్దు...!" చెప్పింది ప్రియంవద.

అప్పటికే సన్నని ప్రకంపనానికి గురైన కాశ్యప్, చిన్నగా మందలిస్తున్నట్లుగా "ఏమిటిది? నువ్వు పెళ్లయినదానివి. ఇలాంటి తప్పుడు పనులు చెయ్యకూడదు!" అన్నాడు.

దానికి సమాధానమివ్వకుండా లోపలికి వెళ్లింది ప్రియంవద. కాసేపు తరువాత ఓ ప్లేట్లో స్నాక్స్, బిస్కెట్స్ పెట్టుకుని వచ్చింది. దాన్ని కాశ్యప్‌కు అందిస్తూ "ఇందాక ఏమన్నావ్? నే పెళ్లయినదాన్నని

## ధనరాజ జ్ఞానేశ్వర్

కదూ అన్నావ్? పెళ్లి నా శరీరానికే అయింది కాని, మనసుకు కాదు కాశ్యప్! అయినా ఈ ఆధునికయుగంలో ఇరవై నాలుగేళ్ల పిల్లను, నలభై యేళ్ల వయసు వాడికి కట్టబెట్టడం పెళ్లవుతుందా? మా అమ్మానాన్నల కాఠిన్యానికి తల వంచాల్సిన పరిస్థితులేర్పడ్డాయి గానీ, నా మనస్ఫూర్తిగా అంగీకరించిన పెళ్లి మాత్రం కాదిది. నా పెళ్లి యే నాడో నీతో జరిగిపోయింది. కాదనగలవా కాశ్యప్?" అంటుండగా ఆమె కళ్లలోంచినీరు జలజలా జారి కిందపడింది.

కాశ్యప్ కదిలిపోయాడు. "ప్రియా...!" ఆర్తిగా అన్నాడు. తన రెండు చేతులూ ముందుకు చాపాడు.

ఆవేశంగా అతన్ని అల్లుకుపోయింది ప్రియంవద.

అక్కడి నుంచి యిద్దరూ కదిలి బెడ్‌రూమ్ వైపు వెళ్లారు.

ఎన్నాళ్ల నుంచో గుండె బుట్టలో ముడుచుకు పడుకున్న కోరికల నాగు బుస కొట్టి నిద్ర లేచియిద్దర్నీ కాటేసింది. కాటు తిన్న యిద్దరికీ ప్రాణాలు జివ్వుమన్నాయి. అరగంట గడిచాక కానీ రెండు శరీరాలూ దూరం కాలేకపోయాయి.

అతని యెద మీద వాలి "చెప్పు. నేనిక్కడ వున్నానని యెవరు చెప్పారు నీకు? ఎలా రాగలిగావు అదీ నా భర్త లేని సమయంలో?" అడిగింది ప్రియంవద.

కాశ్యప్ ఆ మాట విని పడీపడీ నవ్వాడు. "మీ ఆయనే యింట్లో టీవీ రిపేరులో వుందనీ, యెవర్నయినా పంపి రిపేరు చేయించమనీ మా బాస్‌కు ఫోన్ చేసి చెప్పాడు. ఆయన అడ్రస్, స్కూటరిచ్చి నన్ను పంపాడు. ఇంట్లో మీ ఆయన వుంటాడనే అనుకున్నాను."

ప్రియంవద కూడా నవ్వి "లేడు. ఇంకో రెండు రోజుల దాకా రాడు. బిజినెస్ పని మీద ముంబయి వెళ్లాడు. అంత దాకా మనం..." మత్తుగా అతని మీద వాలింది ప్రియంవద.

"నాకు అర్జెంటు పని వుంది. మీ టీవీని చూపించు. రిపేరు చేసి వెళతాను" అని మంచం మీది నుంచి లేచాడు.

ప్రియంవద కూడా అనిష్టంగా లేచి, జాకెట్, చీర సర్దుకుని, అతన్ని టీవీ వున్న చోటికి తీసుకెళ్లింది.

గంటలో రిపేరు పూర్తయిందనిపించి. ఆమె దగ్గర సెలవు తీసుకుని చివరిసారిగా ముద్దుతో వీడ్కోలు పలికి, అక్కణ్నించి బయటపడ్డాడు.

"మళ్లీ యెప్పుడొస్తావు?" ఆత్రంగా అడిగింది ప్రియంవద.

'ఎప్పటికీ రాను!' మనసులోనే అనుకుని, "వీలైనంత త్వరలో..." అని ఆమెతో చెప్పి స్కూటర్ని ముందుకు వురికించాడు కాశ్యప్. ■

---

కొండిపర్తి సత్యనారాయణ(సికిందరాబాదు), విమలాశ్రీనివాస్, విస్సంరాజు సీతానరసింహారావు, కోట విజయలక్ష్మిసాయి, కోట నాగభూషణం, సిహెచ్.పార్థసారథి, కప్పర రామకృష్ణ(విజయవాడ), తోట చంద్రశేఖరరెడ్డి, ఎస్.మణిమేఖలాశివం, ఎం.వెంకటరెడ్డి(కడప), సిహెచ్.వి.బృందావనరావు(తాడేపల్లిగూడెం ), దిట్టకవీ శ్రీనివాసాచార్యులు(త్రిపురాంతకం), దశిగి వెంకటసావిత్రీదేవి, ఆకుండి చినకామేశ్వరరావు(విజయనగరం), కె.గోపాలకృష్ణమూర్తి, సేనాపతి భాష్యకారాచార్యులు(నిజామాబాద్), కణుగుల వేంకటరావు, ఇంజరాపు నాగమణి(శ్రీకాకుళం), బి.జయలక్ష్మి(జాలహళ్లి), డా॥సి.వి.కృష్ణసాయి(తోట్లవల్లూరు), కొడాలి పుండరీకాక్షుడు(ఆత్కూరు), గెడ్డం సూరయ్య, గెడ్డం వెంకన్న(వీరవరం), ఎం.శ్రీనివాసరావు, కె.ఎస్.రాజానందం, కొణిదెన సుశీలాదేవి(బెంగళూరు), కొండూరు హైమవతీశం, పి.వెంకటరెడ్డి(తిరుపతి), తోలేటి భానుప్రసాద్(నరసాపురం), పి.సత్యమాంబాదేవి(నందికొట్కూరు), ఎన్.పట్టాభిరామపిళ్ళయ్(కుప్పం), డా॥ఎం.నాగరాజారావు, డా॥శివభూషణం, నందిరాజు హరనాథ్‌బాబు(కర్నూలు), భాగవతుల సరోజినీదేవి(పానగల్), మల్లెల అపర్ణావిజయదుర్గ, బి.ఆర్.మూర్తి, జొన్నలగడ్డ శారదాదేవి(మచిలీపట్నం), నీలం రామమూర్తి(కోరాపుట్), రెండుచింతల రామకృష్ణమూర్తి(హనుమాన్‌జంక్షన్), జి.సనారా(శ్రీశైలం ప్రాజెక్టు), జి.మమత(కొక్కుపాడు), కె.ప్రభాకరరావు(గుడివాడ), కె.వి.దుర్గామోహనరావు(నల్గొండ), ఎం.ఎస్.రాజ్యలక్ష్మి(కావలి), ఏ.తేజస్మిత(పుట్టపర్తి), మల్లెల నాగకామేశ్వరకుమారీ(ఐదుగుళ్లపల్లి), మహంకాళి రామమూర్తి(కొమరబండ), పి.ఉషాకొండిన్య, ఎం.శ్రీనివాస్(ఏలూరు), కర్రి సునీత, సత్తి రామమ్మ(కొమరిపాలెం), టి.సుగుణ(పోరంకి), డా॥పి.ఆర్.కృష్ణమూర్తి(చినపరిమి), ఎన్.సురేఖ(హోసూరు), యర్రమిల్లి రాజ్యలక్ష్మి(కొవ్వూరు), చెన్నుపాటి కృష్ణమూర్తి(మాచర్ల), ప్రతాప కిష్టయ్య(వేములవాడ), డా॥కె.జి.జయరామిరెడ్డి(ఈ. తాండ్రపాడు), జి.ప్రభు(రామకృష్ణాపూర్), వంగవేటి వెంకటేశ్వర్లు(బేతవోలు), ప్రసాదం పాండురంగారావు(సున్నిపెంట), ఎన్.లలిత(భీమవరం), అల్ది రామకృష్ణ(కలికిరి), వై.కృష్ణ(అమలాపురం), జి.అనంతపద్మనాభయ్య(కందుకూరు), జి.శశాంక్(సిరిసిల్ల), బస్వా అప్పారావు(ముక్కొల్లు), టి.శ్రీవల్లి(బరోడా), ముటుకుల లక్ష్మీనరసింహారావు(వైరా), ఇ.టి.రామారావు(శ్రీహరికోట). ■

గడి-నుడి
32 వ పేజీ
తరువాయి